అడల్ట్స్ ఓన్లీ కథ

# వల

– గౌతమ్

''ఏమండోయ్ ఏం చేస్తున్నారు? ఆఫీసుకు టైమవుతోంది'' గణగణా గంటకొట్టినట్లుగా అంటూ బెడ్‌రూమ్‌లోకి ప్రవేశించిన భార్య భానుమతిని ఏ వైపునుంచి వచ్చి కౌగలించుకున్నాడో... ఆత్రంగా అందినచోటల్లా ముద్దులు పెట్టేస్తూ ఊపిరి ఆడకుండా ఉక్కిరిబిక్కిరి చేసేశాడు శ్రీహరి.

ఇంకొక్క క్షణం ఆగితే జరగబోయే పరిణామాన్ని పసిగట్టిన భానుమతి శ్రీహరిని ఒక్క తోపుతోసింది.

మిగతా సమయాల్లో అలా తోసినపుడు ఓ ఆరు బారల దూరమైనా వెళ్లిపడే శ్రీహరి అర అంగుళమైనా కదలకపోవటం ఆమెకు చిత్రంగా అన్పించింది.

చూట్టానికి ఎండుపుల్లలా బలహీనంగా ఉన్న శ్రీహరి, ఇలాంటి అరుదైన సందర్భాల్లో ఇంతటి ఉడుంపట్టు ఎలా పడతాడో... అంతశక్తి ఎలా పొందుతాడో అర్థం కాదు భానుమతికి.

''ఛీ. వదలండీ.. అవతల పనిపిల్ల గదులు ఊడుస్తోంది, ఇటొస్తే పరువుపోతుంది'' అంటూ గింజాకునేసరికి పట్టుసడలించాడు శ్రీహరి.

''ఎందుకుపోతుంది పరువు? మనం కాని పని ఏంచేస్తున్నామని?'' అభ్యర్థన పులుముకున్న చికాకును ప్రదర్శించాడు.

''వయసు పెరిగేకొద్దీ కోరికలు తగ్గాలండీ!''

''ఇది మనసుకు సంబంధించినది తప్ప వయసుకు సంబంధించిన విషయం కాదోయ్!'' కొంటెగా చూస్తూ అన్నాడు.

''చాలు చాల్లేండి సంబరం! అస్తమానం అదే ధ్యాస మీకు''

''ధ్యాస తప్ప నా ఆశ ఎక్కడ నెరవేరుతుందసలు?'' నిష్ఠూరంగా అన్నాడు.

''ఈ ఆశ-ఆసక్తులు ఇక చాలించి లేయండి. పిల్లలు ఎదుగుతున్నారు. మీరింకా కొత్త పెళ్లికొడుకులా ప్రవర్తిస్తే ఎలా?'' అంటూ అక్కడ్నుంచి జారుకోబోయింది భానుమతి.

అది గమనించిన శ్రీహరి ఆమె జబ్బపట్టుకుని ఒక్క వుదుటున వెనక్కిలాగేడు. అంతే... భానుమతి ఒక్కసారిగా వచ్చి అతన్ని బలంగా గుద్దుకుంది. అలా గుద్దుకోవటంలో అసలే నిండైన ఎద... పైకి పొంగి ఎగదన్ని... అతని చుబుకాన్ని తాకింది. ఆ స్పర్శ కలిగించిన హాయికి ఆనందానికి శ్రీహరి వివశుడౌతున్న సమయాన... సరిగ్గా..


''అమ్మగారూ... అమ్మగారూ'' అంటూ పనిపిల్ల పలకరింపుకర్ణకఠోరంగా తోచింది.

భానుమతి ఒక క్షణం ఉపేక్షించలేదు. శ్రీహరిని బలంగా ఒక్కతోపు తోసి... ''ఆ నువ్వటే రా రారా. గది ఊడుస్తావా? ఆ... వూడ్చేచెయ్'' అంటూ... పనిపిల్లకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరకనందుకు గిల్టీగా ఫీలవుతూ అక్కడ్నుంచి జారుకుంది భానుమతి.

పోతూ పోతూ శ్రీహరి వైపు కోపంగా చూసి మరీ వెళ్లింది. 'మరీ ఇంత కక్కుర్తి పనికిరాదు' అన్న సూచన ఆమె చూపుల్లో ఉంది''

శ్రీహరికి ఒళ్లుమండింది భానుమతిపై కాదు కోపం... పనిపిల్ల మీద.

''ఏ! ఇంతలోనే తగలడి పోతే నీ కొంపలేం మునిగి పోయాయా?'' అన్న భావన్ని వ్యక్తీకరిస్తూ చూశాడామెకేసి.



అంతే రంగి బెదిరిపోయి "...తర్వాత వచ్చి ఊడుస్తాలే..అయ్యగారూ" గునుస్తూ జారుకోబోయింది.

"ఆగాగు..ముందు నీ ప  నువ్వు కానియ్" ఈ జానం ముందేమైంది  న్నట్లుగా చూస్తూ అన్నాడు.

భయపడుతూ...భీతిల్లు గా చకచకా గది వూడ్చేసి పరుగో పరుగు తీసి ది"

పనిపిల్ల వెళ్ళిన కాస్సేపట కి... భానుమతి.. ఈసారి లోపలికి రాలేదు కా ... కేకవేసి చెప్పింది "ఏమండోయ్... టైమ్ పది యింది. ఆఫీసుకు తెమలరా?"

"మా ఆఫీసుకు రెండ్రో జులు శెలవులొచ్చాయోయ్!..కనుక మనం ఆఫీ సుకు వెళ్లాల్సిన పని లేదు" బెడ్‌రూమ్ లోంచే కే వేసి చెప్పాడు.

"ఇపుడేం శెలవులండీ.. అర్థాంతరంగా?" భానుమతి ఎదురుప్రశ్న.

"ఎందుకో ఏమిటో అర్థవ య్యేలా చెబుతా నీవు లోపలికిరా!"

"ఊహూ... నేను రాను అవతల నాకు బోలేడుపని ఉంది. ఈ రోజు ఆవకాయ పచ్చడి పెట్టాలి. మన ఎదురువీధి హ మాయమ్మ గారు సహాయం వస్తానన్నారు. కొ చెం ఆవిడ దగ్గరికి వెళ్లి రావాలి. నేనలా వెళ్ళి వస ను. ఇల్లు చూస్తుండండి.." అంటూ భానుమతి హడావుడిగా బయల్దేరింది.

"ఏయ్ భానూ... ఆగు.. ఆగంటుంటే..." శ్రీహరి పిలుస్తున్నా ఆమె ఆ లేదు.

అతనికి ఒళ్లు మండింది..చి రెత్తుకొచ్చింది. అరికాలున పుట్టిన కోపం నడి త్తికి ఎగబాకింది. అయినా తమాయించుకున్నా పు. తప్పదుమరి.. ఆమె ఆకతాయి మనిషి కాదు నిఖార్సయిన సహధర్మచారిణి.

ఇన్నాళ్ల సహజీవనంలో... హచర్యంలో ఆమె ఏమిటో తెలిసిన శ్రీహరి. ంతకంటే మరేమీ చేయలేకపోయాడు.

బెడ్‌రూమ్ తలుపు భళ్ళున డాయించి మంచం మెక్కి ముసుగులోకి దూరా .

పిల్లలు-స్కూల్ వాళ్లు ని ్వహిస్తున్న ఎక్స్‌కర్షన్‌లో ఉన్నారు కదా... ఈ రెండు రోజులు హ్యాపీగా భా నుమతితో ఎంజాయ్ చేద్దామని వూహి న శ్రీహరికి చుక్కెదురైంది.

ఇటువంటి సంఘటనలు ళ్ల మధ్య ఈరోజే కొత్తగా ఏం జరగలే . తరచూ జరిగేవే. ప్రతిసారీ శ్రీహరి ఇ డిజప్పాయింట్ అవుతూనే ఉంటాడ . అసలా మాటకొస్తే భానుమతి ఈ వ ష్య దాదాపుగా అతనితో సహకరించ ం తగ్గించే సిం ది.

బిద్దరికమా? బాధ్యతా? మానసిక జాడ్యమేదైనా? పోనీ డాక్టర్‌ని సంప్రదిద్దామన్నా వెళ్ళదు. "ఏదురూ! మీ చోద్యం మీరూను!...మీకేదైనా పిచ్చా, చాదస్తమా? ఎపుడూ అవే ఆలోచనలా? ఇదేమైనా జబ్బేమైనా మీకు? వెళ్లి చెకప్ చేయించుకోండి మీరే!" అంది ఓ సారి మతిపోయేలా!

సెక్స్ గురించి సరైన అవగాహన లేకపోవటమే ఇందుకు కారణం అని గ్రహించినా సర్దుకుపోవడం కష్టంగానే ఉంది. ఎక్కడబడితే అక్కడ వీలైనప్పుడల్లా సెక్స్‌లో పాల్గొనాలనే అతని ఆలోచనలక అడుగడుగునా అవాంతరాలే.

ఆవిడో శృంగారదేవత. సుఖాల భాండాగారం. ఏ అమర శి జక్కన్నో సృజించిన సజీవశిల్పం, త ని సంపద అతని దృష్టిలో. నాలుగవ ప లోపడ్డా తరగని వన్నె సడలని పట్టు ఆమె పట్ల విలక్షణమైన ఆకర్షణని కలిగిస్తున్నాయ్ తనకి.

పోనీ బయటెక్కడైనా వెతుక్కుందామంటే ముసుగు, మొహం తెలియని వాళ్లతో చాటుమాటు శృంగారం అతనికి నచ్చదు. పైగా తన భార్య దగ్గర తప్ప ఇతరుల దగ్గర పరిపూర్ణమైన ఆనందం లభించదనే అభిప్రాయం అతనిది.

ఆవిడో శృంగారదేవత. సుఖాల భాండాగారం. ఏ అమరశిల్పి జక్కన్నో సృజించిన సజీవశిల్పం, తరగని సంపద అతని దృష్టిలో. నాలుగవ పడిలో పడ్డ తరగని వన్నె సడలని పట్టు ఆమె పట్ల విలక్షణమైన ఆకర్షణని కలిగిస్తున్నాయ్ తనకి.

ఆరునూరైనా నూరు ఆరైనా ఈరోజు ఉపేక్షించేది లేదు. ముఖ్యంగా ఈ అవకాశం పోతే మళ్లీ ఎప్పటికో!

అందుకే భార్యను లొంగదీసుకోవడం ఎలా అనే ఓ అరుదైన ప్రయత్నంలో పడిపోయా శ్రీహరి.

★★★

'టక్ టక్' మంటూ తలుపు చప్పుడయ్యేస ఉలికిపాటుగా లేచాడు శ్రీహరి మంచం మీ నుంచి.

'భానుమతి' అయ్యుంటుంది అనుకుంటూ తలుపు తీశాడు. అంతే స్టన్ అయ్యాడు. ఆమె భానుమతి కాదు. ప్రక్కవీధి పంకజం!

శ్రీహరి తలుపు తీసిందే తడవుగా సుడిగాలి లోపలికి వచ్చేసి...

"భానుమతి అక్కాయ్.. భానూ అక్కాయ్.." బెడ్‌రూమ్ అంతా కలియదిరుగుతూ పిలుస్తోంది మధ్యమధ్యలో తనవైపు కొంటెగా చూస్తూ.

"భాను హనుమాయమ్మగారింటికి వెళ్లింది" అన్నాడు కూర్చుంటూ

"అలాగా... అయితే వచ్చేవరకూ కూర్చుంటాలెండి" బెడ్‌కు కొంచెం ఇవతలగా ఉన్న సోఫాలో కూర్చోబోయింది పంకజం.

"ఇక్కడ కాదు. హాల్లో కూర్చోండి!" అన్నాడు ఆమె వాలకం అదోలా వుండటం చూసి.

"హాల్లో ఒంటరిగా ఎందుకులెండి. ఇక్కడ కూర్చుంటాను. బావుంది. మీకేమైనా అభ్యంతరమా?" అంది. అంటూ అదోలా చూసింది. చూపులో కసివుంది.. కవ్వింపు ఉంది. కైపుంది... కాంక్ష ఉంది.

శ్రీహరి మరేం మాట్లాడలేదు. తలత్రిప్పుకుంటూండగా రెప్పపాటు వ్యవధిలో జ గింది...అదామె పై ఎద తొలగటం...


నిర్బంధంలో ఉన్న ఓ బలమైన కోడెద్దుల జంట ఆర్తిగా ఆబగా అసహనం గా చూస్తున్నట్లున్న దృశ్యం..చూపు మరల్చుకున్నాడు.

ఇంతలో ఆమె కూర్చున్నచోటునుంచి లేచి వెళ్లి, చొరవగా గడిపెట్టేసి శ్రీహరి దగ్గరకు వచ్చి నిల్చుంది. అతని భుజం మీద చేయి వేసింది.

శ్రీహరి సడెన్‌గా లేచి నిల్చున్నాడు. ఏమీ బోధపడలేదతనికి.

పంకజం అతని తలను తన రెండు చేతుల్లోకి సుతారంగా తీసుకుని అతని పెదవులపై తన పెదవుల్ని ఆన్చింది...కరెంట్ షాక్ తగిలినవాడిలా అయ్యాడు. కొన్ని క్షణాల తర్వాత తేరుకుని "ఏ అమ్మాయ్! ఏమిటిది?" అంటూ ఆమెని విదిలించుకుని దూరంగా జరిగాడు.

"నువ్వేం మగాడివయ్యాబాబు! కోరి వచ్చిన ఆడదాన్ని కాదంటున్నావ్!" అంటూ మోడ్పు కళ్లతో చూస్తూ... మత్తుగా..



గోముగా అంది. క్రింది పెదవిని మునిపంట కొరుకుతూ.

''ఏదో ఒక మగాడ్నిలే...ఎందు నువ్విక్కడ్నుంచి వెళ్ళు'' వాకిలివైపు చూపిస్తూ అన్నాడు.

''నేను ఇంతగా వీలు చూసుకుని వచ్చిందీ వెళ్ళటానికి కాదు. నువ్వు ఇపుడు కాదంటే కుదరదు. నిన్ను రేప్ చేసి పారేస్తాను ఆ!...'' అంటూ అతనిమీదకు లంఘించి అతన్ని బలంగా వాటేసుకుని ఎత్తిమంచాన కుదేసింది. తన ఒంటిపై ఉన్న చీరని బరబరా విప్పి అవతల పడేసి చంద్రుడ్ని కబళించే రాహువులా అతనికేసి వస్తోంది.

''ఏ అమ్మాయ్!...పంకజం తప్పు తప్పు!...రాకు రాకు నా దగ్గరికి. వచ్చావా! భానూని పిలుస్తాను భానూ..భానూ..త్వరగా రా! నన్ను రక్షించుకో...'' అంటూ ఆమెను తప్పించుకుని తలుపువైపు పరుగెత్తడానికి ప్రయత్నించాడు.

★★★

దభేలున ఏదో పడ్డ శబ్దం వినిపించి వంటగదిలోంచి వేగంగా పరుగెత్తుకొచ్చింది భానుమతి.

భర్త శ్రీహరి పందిరిమంచం మీద నుంచి క్రిందపడిపోయి ఉన్నాడు.

''అదేవిటండీ! ఎలా పడ్డారు..'' అంటూ వెళ్లిలేవదీసి తనే మంచం మీద కూర్చోబెట్టింది. ''దెబ్బలేమైనా తగిలాయా?'' చేతులు కాళ్ళు తడిమిచూసింది ఆత్రంగా.

''ఎన్నడూలేదు ఏమిటిలా జరిగిందో!..అసహ్యంగా...ఛీ!'' గొణగసాగేడు శ్రీహరి.

''ఏమైందండీ అసలు!'' కుతూహలంగా చూస్తూ అడిగింది భానుమతి.

''మన ప్రక్కవీధి పంకజం కలలోకి వచ్చి నానా న్యూసెన్స్ చేసింది. నన్ను బలవంతపెట్టింది భానూ! తను కాదన్నానని రేప్ చేయబోయింది. ఎంత పెనుగులాట జరిగిందనీ...బాబోయ్!'' కల గురించి వివరించాడు.

''ఆ పెనుగులాటలో మీరు మంచం మీదనుంచి పడ్డారు...కలచెదిరిపోయింది అవునా?''

''ఔను మరి! కలచెదిరిపోకపోతే ఏమైనా ఉందా? అపవిత్రుణ్ని అయిపోయేవాడ్ని భానూ! నీవిక నా మొహం చూసేదానివా ఈ జన్మలో'' అంటూ అమాయకంగా జాలిగా మాట్లాడుతున్న భర్తవైపు జాలిగా ప్రేమగా చూసింది భానుమతి.

ఒక్కసారిగా ఆమెలో ఆలోచనా పరంపరలు....''కలలో సైతం పరాయి స్త్రీని స్పృశించటం ఇష్టపడలేదు తన భర్త...ఎంత ఉన్నతుడీయన! ఎంత మంచివాడు!...ఎంత నిజాయితీపరుడు. ఇటువంటి భర్త కోరిక తీర్చకుండా సతాయిస్తుందాతను...తనేం మనిషి! ఎంత తప్పుచేస్తోంది తను...'' అనుకుని నొచ్చుకుంది.

శ్రీహరివైపు ఆప్యాయంగా, అనురాగంగా చూస్తూ...అతన్ని దగ్గరకు తీసుకుని గుండెలకదుముకుంది.

''అయితే మరి...'' ఆకాంక్షగా చూస్తూ అడిగాడు.

''అంతా తొందరేమీకు!...వస్తానుండండి...అవతల స్టవ్‌మీద కూర ఉంది. మాడిపోతుందేమో!'' అతన్ని మృదువుగా వారిస్తూ కదలబోయింది.

''మాడితే మాడిందిలే..కూరేగా! మళ్ళీ వండుకోవచ్చు'' అన్నాడు ఆమెను పోనివ్వకుండా బిగి కౌగిలిలో బంధిస్తూ

అతని బాహు బంధనాల్లోంచి విడివడే ప్రయత్నం చేయలేదిక భానుమతి. అతని వెంట మన్మథ సామ్రాజ్యం వైపు పయనమైంది.

★★★

''భలే కలలు వస్తున్నాయ్ మీకు...ఆ పంకజం మీ కలల్లోకి కూడా వచ్చి మిమ్మల్ని నానా హైరానా పెట్టేస్తుందన్నమాట. ఈ మధ్య తరచూ మన ఇంటి చుట్టూ తిరుగుతుంటే ఏమిటో ఎందుకో అనుకున్నాను. ఇక జాగ్రత్తపడాలి తప్పదు'' అంది అతని తలలోకి వేళ్ళు జొనిపి సుతారంగా దువ్వుతూ.

''పంకజం లేదు.కలా లేదు. నువ్వీ మధ్య నా మాట వినటం లేదని నేను వేసిన 'వల' అందామనుకున్నాడు. కానీ అనలేదు. అలా అంటే ఇంకేమైనా ఉందా? తర్వాత తనిక నాటకాలాడగలడా? భానుమతిని నమ్మించగలడా! ఆమె దగ్గర ఈ అమరసుఖాన్ని పొందగలడా?

★

## టైటానిక్ షిప్ కథ

ఆది 1912వ సంవత్సరం. ఏప్రిల్ మాసం. నూతనంగా నిర్మింపబడిన ఒక గొప్ప నౌక తన తొలి ప్రయాణానికి అట్లాంటిక్ సముద్రంలో శ్రీకారం చుట్టింది. అప్పట్లో అదే ప్రపంచంలోని అతి పెద్ద నౌక. (ఒక రకంగా యిప్పుడున్న అతి పెద్ద ఓడల్లో అది కూడా ఒకటిగా చెప్పవచ్చు). ఆ ఓడను 'అతి పెద్ద ఓడ' అని, 'ఎప్పుడూ మునిగిపోని ఓడ' అనీ పిలిచేవారు.

ఆది 1348మంది ప్రయాణీకులతో, 860మంది సిబ్బందితో తన తొలి ప్రయాణాన్ని ఆరంభించింది. వాళ్ళంతా అద్భుతమైన అనుభవం కోసం ఆత్రుతలు చూస్తున్నారు. కానీ, ఆ నౌక ప్రయాణం ప్రారంభించిన 3వ రోజునే అంటే 14.4.1912న అకస్మాత్తుగా సముద్రంలోని ఒక పెద్ద ఐస్‌బర్గ్‌ను ఢీకొట్టింది. నమ్మశక్యం కాని ఘోరం కనురెప్పపాటులో జరిగిపోయింది. 'ఎప్పుడూ మునిగిపోని ఓడ'గా ప్రస్తుతించబడిన ఆ ఓడ మంచుతో కూడిన అట్లాంటిక్ మహా సముద్రంలో మునిగిపోయింది. ఆ ఓడలో వున్న మొత్తం 2208మందిలో 1503మంది నీట మునిగిపోయారు. 705మంది మాత్రమే రక్షింపబడ్డారు.

ఆ నౌక పేరు ఏమిటనుకున్నారు...'ది టైటానిక్'!

1898లో మోర్గన్ రాబర్ట్‌సన్ అనే జర్నలిస్టు 'ఫ్యూటిలిటీ' అనే నవల రాశాడు. అందులో ఆయన 'ఎప్పుడూ మునిగిపోని' ఒక ఓడ 'సౌథాంప్టన్' యొక్క తొలి సముద్రయానం గురించి వర్ణించాడు. ఆ నావ నిండా ధనిక ప్రయాణీకులే వున్నారు. ఆ నావ కూడా సముద్రంలో ఒక 'ఐస్‌బర్గ్'ను ఢీకొని, అనేకమంది దుర్మరణం పాలయినట్లుగా అభివర్ణించాడు.

ఆ నవలలోని ఆ ఓడ పేరు ఏమిటనుకున్నారు?...'టైటాన్'!

'ఫ్యూటిలిటీ' నవల ప్రచురింపబడటానికి 6 సంవత్సరాల క్రితమే అంటే 1892లో డబ్ల్యు.టి.స్టెడ్ అనే ఒక రిపోర్టర్ ఒక చిన్న కథ రాసాడు. అందులో ఆయన కూడా ఆశ్చర్యకరమైన రీతిలో, భవిష్యత్‌లో టైటానిక్ నౌక మునిగిపోవటం గురించి ముందుగానే ఊహించి చెప్పాడు. ఇంకొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే టైటానిక్ షిప్ మునిగిపోయి మరణించిన 1503మందిలో 'స్టెడ్' ఒకరు కావటం!

టైటానిక్ షిప్ మునిగిపోయిన 23 సంవత్సరాల తర్వాత (అంటే 1935 ఏప్రిల్ నెలలో) 'విలియం రీవ్స్' అనే ఒక నావికుడు, ఇంగ్లాండ్ నుంచి కెనడా వెళ్తున్న ఒక ఓడలో ప్రయాణిస్తున్నాడు. ఆయన 'డెక్' మీద నిల్చుని పరిసరాలను పరిశీలనగా చూస్తూ, ప్రకృతి అందాలకు ముగ్ధుడవసాగాడు. హఠాత్తుగా అతని మనసులో...సరిగ్గా యిలాంటి పరిస్థితులలోనే మునిగిపోయిన టైటానిక్ షిప్ గురించిన జ్ఞాపకాలు మెదిలాయి. కలవరపరిచాయి. గట్టిగా అరచి నౌక కెప్టెన్‌ను అలర్ట్ చేద్దామనుకున్నాడు. కానీ తన తోటి ప్రయాణీకులందరూ తన ఆలోచనలకు తనను గేలి చేస్తారేమోనన్న జంకుతో ఆ ప్రయత్నాన్ని బలవంతంగా విరమించుకున్నాడు.

అకస్మాత్తుగా ఆయనకు ఏప్రిల్ 14వ తేదీ ఆరోజు అని గుర్తుకు వచ్చింది. అది అతని పుట్టిన రోజు కూడా. అంతే కాదు, టైటానిక్ షిప్ మునిగిపోయిన రోజు కూడా. సరిగ్గా టైటానిక్ షిప్ మునిగిపోయిన రోజునే అతడు పుట్టాడు.

ఇంక ఆపుకోలేక గట్టిగా కేకపెట్టాడు. ఆ కేక నౌకలో ప్రతిధ్వనించింది. ఆ నౌక ఆగిపోయింది...ఒక పెద్ద ఐస్‌బర్గ్‌కు కేవలం కొన్ని మీటర్ల దూరంలో.

ఆ నౌక పేరేమిటనుకున్నారు?...'ది టైటానియన్'!

(జేసిరెడ్ అంగ్లమూలం 'ఇట్ కాన్ట్ బీ ట్రూ' ఆధారంగా)

–ఎం.మదనమోహనరావు